క్లుప్తంగా

చందుపట్లలో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో బేతేస్తా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నం పాండు, నాయకులు కంకల కిష్టయ్య, బేతేస్తా సంస్థ చైర్మన్ జాన్ ప్రసాద్, సుర్వి సంపత్, మహేష్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుడుగు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్ గుప్త, కోశాధికారిగా బింగి పాండులను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుడుగు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అయ్యప్ప ఆలయ ట్రస్టు బోర్డు అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : ఉమ్మడి వరంగల్– నల్లగొండ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి పరిశీలించారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన 137 పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, ర్యాంప్ తదితర వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 48 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

హామీలు అమలు చేయాలి

వలిగొండ : దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వికలాంగుల సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. మండల కేంద్రంతో పాటు నాగారం గ్రామంలో మంగళవారం వికలాంగుల సంఘం 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో బర్ల పార్వతి, గోల శీను, నక్క వేణు,జుట్టు యాదగిరి, కర్రీ శ్రీహరి, ముత్యాల కిష్టమ్మ, కర్రి లక్ష్మమ్మ, ఎదురుగట్ల కొమరమ్మ, ఎదురుగట్ల రవి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

భువనగిరి : ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రప్రియ దర్శిని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 19న జరిగిన జరిగిన ఖేల్ ఇండియా ఉమెన్స్ లీగ్‌లో జిల్లాకు చెందిన క్రీడా కారులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మంగళవారం జిల్లా యువజన క్రీడల అభివృద్ధి శాఖ కార్యాలయంలో క్రీడాకారులను అధికారి ధనుంజనేయులు అభినందించారు. సబ్ జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి సంతోషి, సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి యమునలకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోచ్ సందీప్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి గుట్టపైకి రోడ్డు నిర్మాణం కోసం రూ. 26లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మంగళవారం ఆ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, దానయ్య, కనకాచారి, రవికుమార్, స్వామి పాల్గొన్నారు.

నిర్వహణ లేక నిరుపయోగంగా..

- పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ అంతంతమాత్రమే
- అక్కరకు రాకుండా పోతున్న వైనం
- వినియోగంలోకి తేవాలని వేడుకోలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బహిరంగ మల, మూత్ర విసర్జన నియంత్రించడం కోసం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వం పట్టణ ప్రగతి నిధుల కింద 2020లో మోత్కూరులో 10 పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. అయితే వాటిలో కేవలం 4 పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయి. భువనగిరి, అమ్మనబోలు రహదారులపై ఉన్న పెట్రోల్ బంక్‌ల వద్ద రెండు, చెరువుకట్ట చౌరస్తా, ఎంపీడీఓ కార్యాలయం పక్కన నిర్మించగా ఒక్కొక్క టాయిలెట్‌కు రూ.3 లక్షలు ఖర్చు చేశారు. ఐదేళ్ల క్రితం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణను గాలికి వదిలేయడంతో పబ్లిక్ టాయిలెట్స్ పనికి రాకుండా పోతున్నాయి. అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్స్‌కు మరమ్మతులు చేయించి నీటి సరఫరా కల్పించి వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా పోతాయిగడ్డ చౌరస్తా, ఎస్‌బీఐ బ్యాంకు చౌరస్తా వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



చెరువుకట్ట చౌరస్తా వద్ద నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్స్

వినియోగంలోకి తేవాలి



మున్సిపల్ కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరుతున్నాం.

– రాచకొండ రాములమ్మ, సీపీఎం పట్టణ కార్యదర్శి



ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో..

ఎవరూ పట్టించుకోవడం లేదు



పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టాలి. ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలి. మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు.

– చాడ మంజుల, బీజేపీ పట్టణ అధ్యక్షురాలు

మరమ్మతులు చేయిస్తాం



మున్సిపల్ కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్స్‌ను పరిశీ లించి మరమ్మతులు చేయించి విని యోగంలోకి తెస్తాం. నూతన ప బ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలకు సంబంధించిన విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తాను.

–కె.సతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు.

పెరిగిపోయిన పండ్లు, పూల ధరలు

- మహా శివరాత్రి సందర్భంగా పండ్లు, పూలకు పెరిగిన గిరాకీ
- ధరలు పెంచిన వ్యాపారులు

భువనగిరిటౌన్/ భూదాన్‌పోచంపల్లి : శివరాత్రి పర్వదినం సందర్భంగా పండ్లు, పూల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. శివరాత్రి సందర్భంగా పండ్లు, పూల మార్కెట్లకు మంగళవారం భక్తులు పోటెత్తారు. శివరాత్రి పర్వదినం రోజున శివుడికి ఉపవాస దీక్షలు పాటించే భక్తులందరూ సాయంత్రం వేళల్లో పండ్లతోనే దీక్షను విరమిస్తారు. వ్యాపారులు దీనిని అసరాగా చేసుకుని అన్ని పండ్ల ధరలను ఏకంగా రెండితలు పెంచారు. వ్యాపారులు ఒక్కసారి ధరలను పెంచడంతో పట్టణ వాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు మాత్రం హైదరాబాద్ మార్కెట్‌లోనే అధిక ధరలు ఉన్నాయని చెబుతున్నారు. మార్చి 2 నుంచి రంజాన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో పండ్ల మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. ప్రస్తుత మార్కెట్‌లో ఒక డజను అరటి పండ్లు రూ. 100, అంగూర్ కిలో రూ. 120 , ఖర్బూజా ఒకటి రూ. 50 – రూ. 100 , ఆపిల్, పైనాపిల్ రూ.100కు 3, దానిమ్మ ఒక్కటి రూ. 20 – రూ. 30 వరకు, పుచ్చకాయలు రూ.60–రూ.80లు, బత్తాయి కేజీ రూ. 100 పలుకుతుంది. ఇలా అన్ని రకాల పండ్ల ధరలు పెరగడంతో పండ్లు కొనేందుకు ప్రజలు ఆలోచన చేస్తున్నారు.



భువనగిరి టౌన్ : పండ్లు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు



భూదాన్‌పోచంపల్లి : మహా శివరాత్రి సందర్భంగా వెలసిన పండ్ల దుకాణాలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సరోత్తంరెడ్డిని గెలిపించాలి

భువనగిరి : ఉమ్మడి వరంగల్– నల్లగొండ,– ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పులి సరోత్తంరెడ్డిని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అనంతారం గ్రామంలోని ఉపాధ్యాయులను కలిసి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఆయన వెంట నాయకులు ధనుంజయ్య, సతీష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



రాజాపేట : శివశంకర పార్వతీ దేవాలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలో గల శివశంకర పార్వతీ దేవాలయ బ్రహోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మూల దేవతా విగ్రహాలకు పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకం, బిల్వార్చన హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి శివశంకర పార్వతీ కల్యాణోత్సవం నిర్వహించారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంతో పాటు కొరటికల్, కూరెల్ల, రహీంఖాన్‌పేట, కప్రాయపల్లి గ్రామాల్లో శివరాత్రి ఉత్సవాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి హోమం నిర్వహించారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో వార్షిక ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గణపతిపూజ, స్వస్తివచనం, అభిషేకాలు, రుద్రహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఉప్పల కృష్ణ–కుసుమ, ఉప్పల అశోక్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,స్థానికులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఊడుగు మల్లేష్, నల్ల పర్వతాలు, ఎంఎస్‌గౌడ్, మొగుదాల రమేష్, కాంశెట్టి శైలజభాస్కర్, సుర్వి నర్సింహ, బొడిగె బాలకృష్ణ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

బాలికా విద్యను ప్రోత్సహించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

వలిగొండ : బాలికా విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని జిల్లా మహిళా సాధికారత అధికారి భార్గవి అన్నారు. మండలంలోని టేకులసోమారం లోని అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో బేటీపడావో – బేటి బచావో దశాబ్ది ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు, తల్లులతో కలిసి మహిళ సాధికారతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిఖిత, అంగన్‌వాడీ టీచర్, తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో టీపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శులు ఆనంద్‌కుమార్, షహేస్, స్వాతి, చిత్తరంజన్ పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలి

మోత్కూరు : బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతు సంఘం మండల మూడవ మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఇవ్వడం లేదని విమర్శించారు. రెండు ఎకరాల లోపు రైతులకు నగదు జమ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. అనంతరం రైతు సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మొగుళ్ల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దొండ ఎల్లయ్యతో పాటు 9 మందిని కమిటీ సభ్యులుగ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల రైతు సంఘం కార్యదర్శి దొండ ఎల్లయ్య, పైళ్ల సత్తిరెడ్డి, కడమంచి వీరస్వామి, రాములు, యాదగిరి, పులకరం మల్లేష్, అబ్బాస్‌అలీ, బి.ముత్తయ్య, పంగ శ్రీహరి, బి.ఉప్పలయ్య, రాములు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అన్నెపు వెంకట్

మహా శివరాత్రికి ఆలయాలు ముస్తాబు



రామన్నపేట : సిరిపురంలో విద్యుత్ దీపాల వెలుగుల్లో మల్లికార్జునస్వామి దేవాలయం



బొమ్మలరామారం : మర్యాలలో విద్యుత్ దీపాల వెలుగులో శివాలయం

సాక్షి నెట్‌వర్క్ : మహా శివరాత్రి వేడుకలకు సంజిల్లాలోని పలు ఆలయాలు ముస్తాబ య్యాయి. ఆలయాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ప్రత్యేక అభిషేకాలు, పూజల కోసం ఏర్పాట్లు చేశారు. భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో, దోబివాడలోని దక్షిణేశ్వర స్వామి దేవాలయం, ఆజాద్‌రోడ్డులోని శివాలయం, ఖిలానగర్‌లోని శివాలయం, బ్రాహ్మణ వాడలోని శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో , వడాయిగూడెంలోని సురేంద్రపురి శివరాత్రి వేడుకలకు ముస్తాబైంది. అ దేవిధంగా భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని నల్ల వీరభద్రేశ్వరస్వామి దేవాలయం,ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీసోమేశ్వరాలయం ముస్తాబైంది. వలిగొండ సంగెం గ్రామంలో బీమలింగం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రోడ్డు వెంట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు.



గుండాలలో ముస్తాబైన శివాలయం



భువనగిరి : శ్రీపచ్చలకట్ట సోమేశ్వరాలయం

సభలను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : నాగార్జునసాగర్‌లో ఈ నెల 27, 28న నిర్వహించనున్న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ మాదిగ కోరారు. మంగళవారం మోత్కూరు అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహా సభల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దండోరా యూత్ అధ్యక్షులు గుగ్గిల్ల రాజు, నాయకులు కేశగల్ల రాజు, చిర్రగూడూరు గణేష్, సి.హెచ్.నరేష్, ఇటికాల నరేష్, గద్దం యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

సీసీ కెమెరా, మైకు బహూకరణ

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన పస్నూరి మురళీ , ఆమంచి వెంకటేష్, ఏనూతుల నాగప్పలు మంగళవారం సీసీ కెమెరా, మైకులను ఆలయచైర్మన్ లవనం ఉపేందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొంపల్లి సుదేష్, రాజశేఖర్, మునీశ్వర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన బావండ్లపల్లి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం 2001 –02 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కూతురి పేరుపై చేసిన రూ. 40వేల ఫిక్స్‌డిపాజిట్ బాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సురపంగ శ్రీనివాస్, వంగాల మల్లేష్ గౌడ్, బొట్ల నరేష్, రేగు ఉపేందర్, బాల్ద రాజు, వంగాల నాగరాజు, పల్లె మహేందర్, రేగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందస్తు అడ్మిషన్ల కోసం కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల సిబ్బంది గ్రామాల్లో తిరుగుతున్నారన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు. ఆయ వెంట జిల్లా అధ్యక్షుడు అభిలాష్, జిల్లా సహాయ కార్యదర్శి మారుపాక లోకేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాలయాపన

మోత్కూరు : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ప్రజలకు అందని ద్రాక్షలా మారాయన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఆయన మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య, కొంపల్లి గంగయ్య, యాదగిరి తదితరులున్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి



వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చౌటుప్పల్ : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ధర్మ జాగరణ సంయోజక్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ హైస్కూల్‌లో మంగళవారం కల్చరల్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అనిల్‌రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ సలహాదారుడు బండి అనిల్‌కుమార్‌రెడ్డి, సినీ ఆర్టిస్టులు రాగిణి, వేణుశ్రావణ్, పాఠశాల చైర్మన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



రాజాపేట : చల్లూరు ఉన్నత పాఠశాలలో..



రామన్నపేట ఉర్దూ మీడియం పాఠశాలలో..



రాజాపేట : నెమిల ఉన్నత పాఠశాలలో..



మోటకొండూర్: చాడ ప్రభుత్వ పాఠశాలలో ..



రామన్నపేట: మునిపంపుల ఉన్నత పాఠశాలలో..



బీబీనగర్: స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



రామన్నపేట : వెల్లంకి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



యాదగిరిగుట్ట రూరల్: సైదాపురం ప్రాథమిక పాఠశాలలో..



ఆత్మకూరు(ఎం): కూరెళ్ల ప్రాథమిక పాఠశాలలో..



గుండాల : సీతారాంపురం ఉన్నత పాఠశాలలో..



రాజాపేట ఉన్నత పాఠశాలలో..



అడ్డగూడూరు : కోటమర్తి జెడ్పీ హైస్కూల్‌లో..



మోటకొండూర్: చామాపూర్ ప్రాథమిక పాఠశాలలో..



బొమ్మలరామారం: తిమ్మాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో..